

మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
ఆదివారం | 9 | జూలై | 2023 | పేజీలు : 7

## నత్తలకే నడక నేర్పుతోన్న

# కెసిఆర్ పార్క్ పనులు


### ప్రారంభించి మూడేళ్లయినా పూర్తికాని వైనం

### నాసిరకం పనులు.. నిర్లక్ష్య వైఖరి

### రూ.కోటిన్నర ప్రజాధనం వృధా

మందమర్రి, జులై 8 (మనం న్యూస్)ః మందమర్రి పట్టణం నడిబొడ్డున ప్రజల ఆహ్లాదం కోసం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ప్రారంభించిన కెసిఆర్ పార్క్ పనులు నత్తలకే నడక నేర్పించేవిగా ముందుకు సాగుతున్నాయి. మూడేళ్ల కిందట ఈ పార్కు ఏర్పాటు కోసం పనులు ప్రారంభించేందుకు శంకుస్థాపన చేసినప్పటికీ, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, సంబంధిత అధికారుల అలసత్వం కారణంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. 2020 మార్చి 10వ తేదీన పార్కు పనులకు ఆడంబరంగా శంకుస్థాపన చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు అనంతరం పనుల నిర్వహణ విషయాన్ని గాలికొదిలేశారు. ఈ పనుల నిర్వహణను మాధవన్ కన్స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించగా సదరు కంపెనీ నిర్వాహకులు మధుకర్ అనే సబ్ కాంట్రాక్టర్ కు కోటి 50 లక్షల రూపాయలతో వాకింగ్ ట్రాక్, కాంపౌండ్ వాల్, పెన్షన్, పార్కు పనులు ఆరు నెలల కాల వ్యవధిలో పూర్తిచేయాలని ఒప్పందంతో అప్పజెప్పారు. కానీ మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ పార్కు పనులు నత్త నడకనే సాగుతున్నాయి. మూడు సంవత్సరాల క్రితం ప్రభుత్వ విప్ బాల్క సుమన్ రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా శిలాఫలకంను హంగు ఆర్భాటంగా ఆవిష్కరించారు. మందమర్రి మున్సిపాలిటీ ని అతి సుందరంగా తీర్చి దిద్దాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2020 మార్చి 10న స్థానిక ఓర్రె గడ్డ ప్రాంతంలో పది ఎకరాల స్థలంలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ కోటి యాభై లక్షల రూపాయలతో నిధులతో చెన్నూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బాల్క సుమన్ శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టారు. కానీ కెసిఆర్ పార్క్ పనులు మొదలు పెట్టిన 40 నెలలు గడుస్తున్నప్పటికీ అతీగతి లేకుండా పోయింది. ఈ విషయమై సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ కు పలుమార్లు నోటీసులు అందించారు. ఆయా సమయాల్లో మాత్రమే పనులు మొదలు పెడుతోన్న కాంట్రాక్టర్ తదనంతరం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడన్న ఆరోపణలున్నాయి. పార్కు పనులను అర్ధాంతరంగా నిలిపివేయడంతో ఆ ప్రాంతమంతా మేకలు, గొర్రెల మేత కోసం వినియోగిస్తున్నారు. పార్కు ఏర్పాటు విషయంలో సదరు కాంట్రాక్టర్ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ అధికారులు పట్టనట్లు ఉండడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా చెన్నూరు శాసనసభ్యులు బాల్క సుమన్, కెసిఆర్ పార్కు నిర్మాణం పనులపై శ్రద్ధ తీసుకొని నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ అలాగే అలసత్వం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.







### బ్లూ బెల్స్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

7 లో



## డబుల్ బెడ్ రూంలను ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల, జులై 8 (మనం న్యూస్)ః సారంగాపూర్ మండలం పోతారం గ్రామంలో కోటి 80 లక్షలతో నిర్మించిన 20 రెండు పడక గదుల గృహ సముదాయాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా కెసిఆర్ పాలన సాగిస్తున్నారన్నారు. నిరుపేదల కళలను సాకారం చేసేందుకు కెసిఆర్ డబుల్ బెడ్ రూంలను నిర్మించి అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున శ్రీనివాస్, జెడ్పిటిసి సభ్యులు మనోహర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గుర్రాల రాజేందర్ రెడ్డి, సర్పంచ్ ఢిల్లీ రామారావు, ఎంపిటిసి సభ్యులు సుధాకర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ ఏలేటి నరసింహారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మదన్,నాయకులు ప్రేమనందం,లక్ష్మ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లు మల్యాల జలపతి ,సాయిలు,కొల నరసింహ రెడ్డి,మాజీ సర్పంచ్ విజయరంగారావు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్‌లో ఉచిత వైద్య శిబిరం

సిరిసిల్ల టౌన్, జులై 8 (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణ ప్రెస్ క్లబ్ లో శనివారం మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ డాక్టర్ల బృందం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, టీఎస్పీటీడీసీ గూడూరు ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కల రామారావులు ముఖ్య అతిథిలుగా హాజరై, వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఇందులో జర్నలిస్ట్ల కుటుంబ సభ్యులకు ఉచితంగా గుండె వ్యాధులు, ఎముకలు, జనరల్ విభాగాల్లో వైద్యులు ఉచిత వైద్య సేవలు, పరీక్షలు నిర్వహించారు. అనంతరం చైర్పర్సన్ జిందం కళ, టీఎస్పీటీడీసీ గూడూరు ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కల రామారావులు మాట్లాడుతూ సామాజిక దృక్పథంతో స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర గొప్పదన్నారు. వృత్తి పరంగా ఒత్తిడిని అధిగమిస్తూ ప్రపంచానికి వార్తలు అందిస్తున్నారన్నారు. పాత్రికేయులు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కాంగ్రెస్





అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇంఛార్జి కెకె.మహేందర్ రెడ్డి, తదితరులు సందర్శించి, ఉచితంగా పరీక్షలు చేయించుకొని నిర్వాహకులను అభినందించారు. వైద్య శిబిరంలో 106 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా వారికి డాక్టర్ల పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజి భాస్కర్, సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి పరకాల ప్రవీణ్ కుమార్, యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వెంకటాచలం, డాక్టర్ స్వప్న, డాక్టర్ సందీప్ , డాక్టర్ అభినయ్, డాక్టర్ సంతోష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి కాయతి మహేందర్, సభ్యులు కాంబోజి ముత్యం, దయానంద్, నాయిని బాబు, రమేష్, శిరీష, రమేష్, అన్సారి అలీ, తడక విశ్వనాథం, రాపెల్లి సంతోష్, పాలమకుల శేఖర్, ప్రసాద్ రెడ్డి, మిట్టపెల్లి కాశినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్‌లో హరితహారం



కరీంనగర్, జులై 8 (మనం న్యూస్)ః నగరంలోని లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, ఎడ్ల సరిత, నక్క కృష్ణ పాల్గొని పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా నగరంలోని ప్రతి ఇంటికి మూడు మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛమైన పర్యావరణానికి, ఆరోగ్యకరమైన జీవనానికి ప్రకృతితో సహవాసం చేయాలని, ప్రతి ఒక్కరూ మొక్కల్ని నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. పాఠశాల చైర్మన్ ముస్తాఖ్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల ద్వారా ప్రతి ఇంటికి తీసుకెళ్తున్నామని, దీనికోసం ప్రతి విద్యార్థికి ఒక మొక్కను బహుకరించి దాన్ని సంరక్షించే బాధ్యతను కూడా అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ హరితహారం కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ షేక్ అఫ్సానా, ప్రిన్సిపల్ రేఖా రాజ్ , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, వారితల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కెసిఆర్, హరీష్, గంగుల చిత్రపటాలకు పాలాభిషేకం




కరీంనగర్, జులై 8 (మనం న్యూస్)ః చెవిటి, మూగ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా అలవెన్సు వర్తింపజేస్తున్నట్లు ప్రకటించడాన్ని హర్షిస్తూ తెలంగాణ బదిర ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా శాఖ, టిఎన్జీవోల ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్, మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్ చిత్ర పటాలకు స్థానిక టిఎన్జీవోల సంఘ కార్యాలయంలో శనివారం పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ సెక్రెటరీ మారం జగదీశ్వర్, టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ రావు, తెలంగాణ బధిర ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నిజాం అనిల్ కుమార్ , రాగి శ్రీనివాస్, రాజేష్ భరద్వాజ్, పోలు కిషన్, నాగరాజ్, బధిర ఉద్యోగుల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బద్దం లక్ష్మా రెడ్డి, మహమ్మద్ బాబుజాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి మారుపేరు వైఎస్సార్

## పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రేణుక



జమ్మికుంట, జులై 8 (మనం న్యూస్)ః సంక్షేమానికి మారుపేరుగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని జమ్మికుంట పట్టణ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూదరిరేణుక శివకుమార్ గౌడ్ అన్నారు. వైఎస్సార్ హయాంలో అమలుచేసిన పలు సంక్షేమ పథకాలు ఇప్పటికీ అమలవుతుండడమే ఆయన గొప్పతనానికి నిదర్శనంగా పేర్కొన్నారు. వైఎస్సార్ 74వ జయంతి కార్యక్రమాన్ని రేణుక ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం చిరు వ్యాపారస్తులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సంద్భంగా రేణుక మాట్లాడుతూ వైఎస్సార్ లాంటి మహానేత మన మధ్య లేకపోడం చాలా దురదృష్టకరమన్నారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్ ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు అండగా ఉన్న నేత వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ఆశయాలు నెరవేరాలంటే మళ్ళీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, కాంగ్రెస్ ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి , నియోజవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సజ్జు , మాజీ జిల్లా ఫిషర్ చైర్మన్ పింగిలి రాకేష్ ,ఖ్విఐ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి ఇమ్రాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం సతీష్ రెడ్డి, నామినేని రాజేశ్వరరావు, మండ అశోక్ గౌడ్, ఎండి సలీం, ఎగ్గని శ్రీనివాస్,ప్రభుదాస్, ఎండి మున్నా, శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై

# కెసిఆర్ వైఖరి స్పష్టం చేయాలి

## తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు షేర్ నర్సారెడ్డి



మెట్‌పల్లి, జులై 8 (మనం న్యూస్)ః మూతపడ్డ ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన స్పష్టమైన వైఖరిని తెలియ చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు షేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జగిత్యాల జిల్లాలోని ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని వంద రోజుల్లో తెరిపిస్తామని గత ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన కేసీఆర్ ప్రస్తుతం ఆ ఊసే ఎత్తకుండా తప్పించుకునే ధోరణిని అవలంభిస్తున్నారని విమర్శించారు. రైతులు ఎన్ని రకాలుగా ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలను చేసినప్పటికీ ప్రభుత్వం నుండి ఏలాంటి స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని వంద రోజుల్లో తెరిపిస్తామని వాగ్దానం చేసి తొమ్మిది సంవత్సరాలు దాటిపోతున్నప్పటికీ ఆ హామీని నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుండడంతో చెరుకు రైతులు తీవ్ర మానసిక ఆవేదనకు గురవుతున్నార న్నారు. ఇప్పటికైనా కెసిఆర్ ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించి చెరుకు రైతులను ఆదుకునే విషయంలో వైఖరిని స్పష్టం చేయాలని నర్సారెడ్డి డిమాండ్ చేశారు.

# ఈటలను కలిసిన బిజెపి నాయకులు



హుజురాబాద్ రూరల్, జులై 8 (మనం న్యూస్)ః భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను ఆ పార్టీ హుజురాబాద్ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు వొడ్నాల చంద్రిక విజయ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, ఇల్లంతాకుంట వైస్ ఎంపీపీ జ్యోస్తన, కల్లెపు రేణుక, ,తిప్పబత్తిని రాజు ,యంసాని శశిధర్, పోతుల సంజీవ్,తూముల శ్రీనివాస్,వొడ్నాల విజయ్, సువర్ణ ,దేవేంద్ర, మొలుగురీ రాజు, సమ్మయ్య, హృతిక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



## ఆగష్టు-20న జరిగే ఉద్యమకారుల సదస్సుకు తరలిరావాలి

### జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్యయాదవ్

పెద్దపల్లి, జులై 08(మనం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని ఆమరవీరుల స్థూపం వద్ద ఆగషు20వ తేదిన హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు ఫోస్టర్లను రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, సీ.సత్యనారాయణరెడ్డి తో కలిసి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్యయాదవ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ సారథి, సీఎం కేసీఆర్ వెంటనే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేశామని వచ్చే నెల 20వన జరిగే ఉద్యమకారుల సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రతి ఉద్యమ కారుడు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమం కోసం పెద్దపల్లి గడ్డమీద ఎన్నో ఉద్యమాలు చేశామని, తెలంగాణ ఉద్యమానికి పెద్దపల్లి గడ్డ ఊపిరిగా నిలిచిందని, మళ్లీ నేడు రాష్ట్రం కోసం కష్టపడ్డ ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటుకు మరో ఉద్యమానికి నాంది పలుకుతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర కోసం కష్టపడ్డ ప్రతి ఉద్యమకారుడు ఏపార్టీలో ఉన్న ఉద్యమకారుడికి తగిన ప్రాధాన్యత, గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో ఉద్యమకారుల సత్తా ఏంటో ప్రభుత్వానికి చూపిస్తామని స్పష్టం చేశారు. ఉద్యమ కారుల డిమాండ్ తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు ప్రభుత్వం కల్పించిన సంక్షేమ పథకాలలో 20శాతం వాటాలు కేటాయించాలని, ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య భధ్రత కార్డు, జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారుల కోసం అమలు చేస్తున్న విధంగా తెలంగాణ కల్పించాలి, తెలంగాణ ఉద్యమ కారులకు నామినేటెడ్ ఫోస్టులలో 20శాతం వాటా, దళితబంధు పథకంలో ఉద్యమకారులకు ప్రతి నియోజకవర్గంలో 20శాతం వాటా ప్రకటించాలి, నిరుపేద ఉద్యమకారులకు డబుల్ బెడ్‌రూం ఇల్లు, ఉద్యకారులను స్వతంత్ర్య సమరయోధులుగా గుర్తించి ప్రతినెలా రూ.5వేలు ఫించన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్‌రెడ్డి, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య, నూనెరాజేష్, రాష్ట్ర కార్యదర్శి గుడిసె గట్టయ్య యాదవ్, చంద్రకళ, ముస్కే ఈశ్వరమ్మ, దేవేందర్, సుధాకర్,నారాయణరెడ్డి, మంథని సంపత్, వివిధ మండలాధ్యక్షులు బత్తుల శంకర్,మట్ట రాజయ్య, గోగుల రాజిరెడ్డి, ఇట్టం గట్టయ్య, తిరుపతి, ఉద్యమకారులు ఫోరం నాయకులు కొండయ్య, సాంబన్న, మంతిని విజయ్, జాడి జంపయ్య, పిడుగు కృష్ణ,అనుముల కళావతి, స్వాతి,కొమురయ్య,శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎల్పి గనిని సందర్శించిన ఆర్ అండ్ డిజిఎం



రామగిరి,జూలై 08 మనం న్యూస్ : అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఏఎల్పి గనిని శనివారం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (ఆర్ అండ్ డీ) జనరల్ మేనేజర్ ఎస్ డి ఎం.సుభావి సందర్శించారు. గనిలోని వెంటిలేషన్,లాంగ్ వాల్ డెవలప్మెంట్ మొదలగునవి పరిశీలించారు. వారికి ఏపీఎ జిఎం కే.వెంకటేశ్వర్లు నడుస్తున్న పనుల వివరాలను తెలిపారు. జిఎం ఆర్ అండ్ డి మాట్లాడుతూ గని భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని గాలి సరఫరా(వెంటిలేషన్) ను ఇంకా పెంచే విధంగా చూడాలని అందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకొని,తగు చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి కె.జనార్ధన్, ప్రాజెక్టు ఇంజనీర్ టి.రఘురాం,ఎస్ ఓ యం ఎం.తిరుపతి ,రక్షణాధికారి ఎం.రమేష్,సర్వే అధికారి నారాయణలతో పాటు అడిషనల్ మేనేజర్ ఆర్ అండ్ ఆర్ జి రీజియన్ కట్ట శ్రీధర్ పాల్గొన్నారు.

## ఉద్యోగులందరికీ ఫామ్ 16 ఆదాయపు పన్ను పత్రాలు సిద్ధం

### ఆర్జీ-3,ఏపిఏ జిఎంలు



రామగిరి,జూలై 08 మనం న్యూస్ : ప్రతి సంవత్సరం అదాయపు పన్ను రిటన్ను, ప్రతి ఉద్యోగి ఆదాయపు పన్ను రిటన్ను, ప్రతి ఉద్యోగి ఆదాయపు పన్ను అధికారులకు సమర్పించాలి. అందుకు పన్ను అధికారులకు సమర్పించాలి. అందుకు ఫామ్ 16 లను యాజమాన్యం ఇస్తుంది. గత 2022,23 ఆర్థిక సంవత్సరం కు సంబంధించిన రిటర్న్‌లు అప్లోడ్ చేసేందుకు వీలుగ ఆర్జీ-3 అండ్ ఏపిఏ యాజమాన్యం ఫామ్ 16 లను సిద్ధం చేసింది.అన్ని గనులు డిపార్టుమెంటుల వద్ద సిద్ధంగా ఉన్న ఫామ్ 16 లు తీసుకుని రిటన్‌లు జూలై 31 లోపు సమర్పించండి అని ఆర్జీ-3 జీఎం ఎన్,సుధాకరరావు,ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లు, ఉద్యోగులందరికీ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## మోడీ బహిరంగ సభకు తరలిన బిజెపి నాయకులు



మానకొండూర్, జులై 8 (మనం న్యూస్): వరంగల్‌లో శనివారం ఏర్పాటు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభలో పాల్గొనేందుకు కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. సభకు బయలుదేరే ముందు గట్టుదుద్దెనపల్లి హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్, బిజెపి మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు, మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, సీనియర్ నాయకులు బొగ్గుల రమేష్, ప్రధాన కార్యదర్శి సొన్నాకుల శ్రీనివాస్, ఉషకోయిల రమేష్, భాషబోయిన ప్రదీప్, ఆరెల్లి శ్రీహరి, కోంద్ర సురేష్ , బూత్ అధ్యక్షులు రవి, నందగిరి బలరాంతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల పత్రాలను అందజేసిన ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లు

### సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిది



రామగిరి,జూలై 08 మనం న్యూస్ : ఏపీఏ ఏరియాలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగుల డిపెండెంట్ లకు 4 గురికి కారుణ్య నియామకాల పత్రాలను శనివారం జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఏపిఏ జీఎం కే.వెంకటేశ్వర్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని,చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని,అందరూ కూడా మంచిగా చదువుకున్న వారు ఉన్నారని మీకంటే సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో,పనినేర్చుకొని,కలిసి కట్టుగా పనిచేసి ముందు ముందు మంచి పదోన్నతులు సాధించి మీరు మీతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య,అధికారుల సంఘం ప్రతినిధి టి.వెంకటేశ్వర్లు,డివైపి ఎం కే.మారుతి,సీనియర్ పి.వో పి.రాజేశం,ట్రైనీ సంక్షేమ అధికారి పి.సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి వేడుకలు

రామగిరి,జూలై 08 మనం న్యూస్ : రామగిరి మండలం పన్నూరు గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పన్నూరు ఎంపిటిసి చిందం మహేష్,మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్,రైతు సంఘం మండల అధ్యక్షుడు ఉడుత శంకర్,రామగిరి సోషల్ మీడియా సిద్ధం మురళీకృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల శంకర్,తాటి సతీష్,పేరుమల్ల లక్ష్మణ్,సిద్ధం రామనారాయణ,చేతి సుధాకర్,గాజుల భూమయ్య, కొండపర్తి వెంకట్,మేకల కొమురయ్య,ఉడుత రాయమల్లు,మహిళా నాయకురాలు డేగరి రజిత,ముమ్మడి సంధ్య,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్లి

### ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, జులై 8 (మనం న్యూస్): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో నకిలీ ఉద్యోగ ప్రకటనలు, నకిలీ లాటరీలు, నకిలీ బ్యాంకు అకౌంట్ సమాచారం, నకిలీ గిఫ్టు బాక్సులు,లోన్ యాప్ మొదలగు వంటి వాటిని చూసి ప్రజలు మోసపోవద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాల్లో పంచుకోకూడదని, సైబర్ నేరగాళ్లు ఇలాంటి అవకాశాల కోసం వేచి చూస్తారని పేర్కొన్నారు. ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేస్తే పోగొట్టుకున్న డబ్బులను తిరిగి పొందేలా చేయవచ్చని వివరించారు. జిల్లాలోని పలు ప్రాంతాల వ్యక్తులు సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నట్లు తెలిపారు.

అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యవద్దని, చేస్తే వాళ్ళు నగ్నంగా ఉండి, చేసిన వీడియో కాల్ రికార్డు చేసి, బెదిరించి డబ్బులు లాగేసే ప్రమాదముందని పేర్కొన్నారు.

# ఎకరానికి 25 లక్షలు

## - బోరు బావులకు 10 లక్షలు,పైప్ లైన్లకు నాలుగు లక్షలు నష్టపరిహారంగా ఇవ్వాలి

## - మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



ముత్తారం,జూలై 08 మనం న్యూస్ : మంచిర్యాల జిల్లా నుండి వరంగల్ వరకు నిర్మించ తలపెట్టిన శంకుస్థాపన చేయబోతున్న నేషనల్ హైవేకు భూసేకరణ కోసం మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లాకు సంబంధిం చిన గ్రామాలలో ప్రభుత్వం ప్రతిపాదించిన రేటు కాకుండా రైతులకు న్యాయం చేసే విధంగా ఎకరానికి 25 లక్షలు,బోరు బావులకు 10 లక్షలు,పైప్ లైన్లకు నాలుగు లక్షలు నష్టపరిహారంగా ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు నితిన్ గడ్కరి రోడ్డు రవాణా రహదారుల మంత్రికి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు మెయిల్ ద్వారా వినతిపత్రం పంపి కోరడం జరిగిందని మంథని నియోజకవర్గ ప్రాంతలైన ఓడేడు ,అడవి శ్రీరాంపూర్ ,ముత్తారం, సర్వారం, కాజిపల్లి, లక్కారం,మచ్చుపేట,రామగిరి మండలంలోని నవాడ్‌పేట ,బేగంపేట, ఆదివారం పేట, రాజాపూర్, రామ య్యపల్లి ,మంథని మండలం లోని పుట్టపాక, నగరంపల్లి, కన్నాల, వేంపాడు, పందులపల్లి, నాగా రం ఇతర గ్రామాల రైతులకు ఎకరానికి రూ.25 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని,ఓబరు బావికి రూ.10 లక్షలు,పైపులైన్ కోల్పోయిన వారికి రూ.లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని ఏఐసీసీ కార్యదర్శి మంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గం మీదుగా మంచిర్యాల నుండి వరంగల్ వరకు నిర్మించతలపెట్టిన నేషనల్ హైవే శనివారం వరంగల్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తున్న నాలుగు లైన్లో నాలుగు లైన్ల ప్రతిపాదిత రోడ్లుకు మా ప్రాంతలైన ఓడేడు, అడవిశ్రీరాంపూర్, ముత్తారం,సర్వారం ,కాజిపల్లి, లక్కారం ,మచ్చుపేట,నవాడ్‌పేట,బేగంపేట,ఆదివారంపేట,రాజాపూర్,రామయ్యపల్లి,పుట్టపాక,నగరంపల్లి,కన్నాల,వేంపాడు,పందుపల్లి,నాగారం ఇతర గ్రామాలు రైతులు అభ్యంతరాలు పరిశీలించి మా ప్రాంత రైతులకు తగున్యాయం చేయా లి ప్రభుత్వం రోడ్డు కోసం సేకరించే భూమి నాణ్యమైన సారవంతమైన వ్యవసాయ భూమి.రెండు పంటలు పండు ఇటువంటి భూమి పూర్తిగా వ్యవసాయ ఆధారిత కుటంబాలుగా ఉన్నటువంటి రైతులు ఈ రోడ్డు నిర్మాణం వల్ల రోడ్లపై పడాల్సిన పరిస్థితి వస్తుంది. ప్రభుత్వం భూసేకరణ కోసం ఇచ్చినటువంటి ప్రాథమిక నోటిఫషికేషన్ ఎస్01015(ఈ) డిటి.02.03.2021 పేర్కొన్న విధంగా డ్రై లాండ్ కాదు.ఈ భూసేకరణ వల్ల చాలా కుటుంబాల వారికి ఉన్నటువంటి వ్యవసాయ భూముల్లో 90 శాతం భూములు కోల్పోతున్నారు. అలాంటి వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఎకరానికి 50 లక్షలు ఇవ్వాలి కోరుతున్నారు. ప్రస్తుతం మా గ్రామాలలో స్థానికంగా కూడా ఎకరానికి 25 లక్షల వరకు ధర పలుకుతోంది. చాలా కుటుంబాలు జీవనోపాధి కేవలం వ్యవసాయం మాత్రమే.అలాంటి నాణ్యమైన సారవంతమైన భూములను మీరు రోడ్డు కోసం సేకరిస్తున్నారు. ఇక్కడ కొన్ని సంవత్సరాలుగా భూ సమస్యలు చాలా ఉన్నాయి.వాటి పరిష్కారం నేటికి లేదు. నేషనల్ హైవే రోడ్డు సంబంధించిన అభివృద్ధిని అడ్డుకోవాలని మా రైతుల ఉద్దేశం కాదు,కాని తీవ్రంగా నష్టపోతున్న రైతులకు మీరిచ్చే నష్టపరిహారం ఏమాత్రం సరిపోలేనిది. ప్రభుత్వం నిర్ణయించిన భూ విలువకి స్థానికంగా ఉండేటువంటి భూ విలువకి అంతరం చాలా ఉంటుంది.కేవలం ప్రభుత్వం నిర్ణయించిన భూ విలువ మీదనే నష్టపరిహారం చెల్లిస్తే అది పూర్తిగా రైతుని దోచుకోవడమే అవుతుంది. కావున రైతు ఎంత భూమిని కోల్పోతున్నాడో లేదా అదే విలువ కలిగినటు వంటి భూమిని మరొకచోట ఇప్పించాలి. ప్రోహిబిటేడ్ ల్యాండ్ క్రింద ఉన్న అన్ని భూ సమస్యలు పరిష్కరించాలి. రైతుల వ్యవసాయ భూములే కాకుండా లక్షలు వెచ్చించి తవ్వుకున్న వ్యవసాయ బావులు,బోర్లు వాటికి అనుసంధానంగా వేసుకున్న పైపులైన్లు నష్టపోతున్నారు. వీటిని మళ్ళీ పునఃర్నిర్మానం చేయాలంటే చాలా ఖర్చు అయ్యే అవకాశం ఉంది.కావున వాటికి కూడా ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.

రైతులకు నష్టపరిహారం క్రింద ప్రతి ఎకరానికి 25 లక్షలు,వ్యవసాయ బావులకు 10 లక్షలు,బోర్లకు పైపులైన్లకు 4 లక్షలు ప్రభుత్వం ఇప్పుడు ప్రతిపాదించిన దానికి రెట్టింపు పరిహారం ఇవ్వాలి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాన్ని కొరుతున్నారు. మా ప్రాంతంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రోహిబిటేడ్ ల్యాండ్ క్రింద ఉన్న అన్ని భూ సమస్యలు పరిష్కరించాలి అని కోరారు. మంచిర్యాల నుండి వరంగల్ వరకు నిర్మించే నేషనల్ హైవేపై గల భూములు కోల్పోతున్న మా గ్రామాల రైతుల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకోని తగు పరిశీలన చేసి వారికి న్యాయం చేయవలసిందిగా గౌరవ భారత ప్రధాన మంత్రి,రాష్ట్ర ముఖ్యమంత్రి,దేశ రోడ్డు రవాణాశాఖ మంత్రి,రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి,తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,జిల్లా కలెక్టర్ మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపి రైతులకు తగు న్యాయం చేసివిధంగా నష్టపరిహారం ఎకరానికి 25 లక్షలు ఇవ్వాలని కోరిన ఏఐసీసీ కార్యదర్శి, మంథని శాసనసభ్యులు,మాజీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు.

# త్వరలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ని ముట్టడిస్తాం

## బిఎస్పీ అధికారంలోకి రాగానే గర్రెపల్లిని మండలంగా ప్రకటిస్తాం

## దాసరి ఉష బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి

సుల్తానాబాద్;జూలై 08 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో 19వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష హాజరై ప్తరి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ గర్రెపల్లి గ్రామంలో వడ్డెర కాలనీలో ఇండ్లు లేక,కటికదరిద్రమైన పరిస్థితిలో గుడిసెలలో జీవిస్తున్నారని మరి బిఆర్‌శ్రీస్ ప్రభుత్వ స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తా అని మాట ఇచ్చి కేవలం హామీలకు మాత్రమే పరిమితమైందని ప్రజల పక్షాన ప్రజల సమస్యలు తీర్చడానికి త్వరలోనే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ని ముట్టడించి ఇచ్చిన హామీలు ఎందుకు నెరవే ర్చలేదో అని నిలదీస్తామని అన్నారు. రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు, వృద్ధులకు ఎన్నో పథకాల పేరుతో హామీలు ఇచ్చి విఫలమైన ఈ ప్రభుత్వం ఏం ముఖం పెట్టుకొని ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. బీఎస్పీ అధికారంలోకి రాగానే గర్రెపల్లి ని మండలంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. వెనుకబడిన తరగతులు అణిచివేతకు గురవుతున్న తరగతులను ఉన్నత స్థాయికి చేర్చే దిశగా విద్య,వైద్యం,ఉద్యోగం,ఇల్లు,భూమి,పెన్షన్,రేషన్,రైతుల కోసం,యువకుల కోసం క్రీడా మైదానాలు ఏర్పాటు కోసం బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే ప్రజలకు చేర్చే విధంగా చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా ఇన్చార్జి మొలుమూరి చంద్రశేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్‌పటేల్,అసెంబ్లీ కోశాధికారి ఎండీ రియాజ్,మండల అధ్యక్షులు బోయిని రంజిత్;మండల కార్యదర్శి రమేష్,మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్,కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రవికుమార్,జూలపల్లి మండల అధ్యక్షులు సిపెల్లి కొమురయ్య, బీఎస్పీ నాయకులు బొంకురి సాగర్,బొంకురి అన్వేష్,సుజిత్,మాతంగి శంకర్,బివీఫ్ టీం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



మందమర్రి జులై 8 (మనం న్యూస్): మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను చెన్నూరు నియోజకవర్గ మందమర్రి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ ఉమ్మడి జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ చెన్నూరు నియోజవర్గ నాయకులు సోత్కు సుదర్శన్ కార్యకర్తలు నాయకుల తో కలిసి శనివారం తన నివాసంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటాకానికి పూలమాలలు వేసి కేక్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సొత్కు సుదర్శన్ మాట్లాడడం మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి 1500 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ రాష్ట్రంలో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు అందరిని ఒక తాటి మీదికి తీసుకొచ్చి ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం వచ్చే విధంగా పోరాటం చేస్తూ, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకొచ్చి, తెలుగు రాష్ట్రాలే కాకుండా కేంద్రంలో కూడా ప్రభుత్వం రావడానికి వైయస్ రాజశేఖర్ రెడ్డిని తెలిపారు. రాష్ట్రంలో ప్రజల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బడుగు, బలహీన, వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చినటువంటి మహా నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది అనారోగ్యాలతో బాధపడు తూ , ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బందుల్లో ఉన్నటువంటి ప్రజానీకాని కి 108 అంబులెన్స్ ను ఏర్పాటు చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్ర మంలో మంచిర్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ఆఫీస్. మంచిర్యాల జిల్లా సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ ఎండి పాషా. పట్టణ మాజీ జనరల్ సెక్రటరీ కడారి వీరస్వామి. ఆలం శంకర్ .ఆవుల సాయి కృష్ణ. కత్తెర్ల సంజీవ్ .ఎండి అంజాద్ ఖాన్ .గుణగంటి జస్వంత్. ఎస్ రాఘవు. పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా రమేష్



చిగురుమామిడి, జులై 8 (మనం న్యూస్): తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గందే రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా యువత అధ్యక్షుడు పండుగ బాలు ముదిరాజ్ శనివారం నియామక పత్రాన్ని రమేష్‌కు అందించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గుర్రాల మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి వున్నా ముదిరాజులలో యువకులు రాజకీయ చైతన్యాన్ని నింపుకోవాలన్నారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపంరంగా అభివృద్ధి చెందాలంటే యువకులు సంఘ కార్యకలాపాల్లో పాలుపంచుకోవాలని, రాజకీయ చైతన్యంతో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. నియామకమైన రమేష్ ను అభినందిస్తూ ముదిరాజు యువకులని ప్రోత్సహిస్తూ, కుల సంఘ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు పండుగ బాలు, జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య, జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పోలు లక్ష్మణ్, రామడుగు మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జ్ పండుగ నాగరాజు, మానకొండూర్ నియోజక వర్గ యువత ఇంచార్జ్ గూళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



మెట్ పల్లి, జులై 8 (మనం న్యూస్): దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో రకంగా సంక్షేమ ఫలాలు అందాయని తెలిపారు. నిరుపేదలకు సేవ చేసిన వైద్యుడిగానే కాకుండా కుల,మత, ప్రాంతాలకు అతీతంగా జనం చేత నీరాజనం అందుకున్న మహనీయుడన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినా ఇప్పటికి ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం అమలవుతుండడం వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆదర్శనీయమైన పథకాలకు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అందే మారుతి, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పార్లమెంట్ కో-ఆర్డినేటర్ గోరమంతుల ప్రవీణ్, బొడ్ల ఆనంద్, రంగు అశోక్, ఎం.ఎ.ముఖిమ్, అబ్దుల్ షకీల్, పడాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరా జాన్సన్ స్కూల్‌లో బెలూన్ డే సంబరాలు



కరీంనగర్, జులై 8 (మనం న్యూస్): నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో శనివారం బెలూన్ డే సంబరాలు ఎంతో సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ ఇలాంటి సంబరాల నిర్వహణతో చిన్నారుల్లో వివిధ రకాల రంగులు, వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కలుగుతుందని తెలిపారు. చదువుతో పాటు ఇలాంటి వేడుకలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపుతాయని పేర్కొన్నారు. ఈ వేడుకకు సహకరించిన చిన్నారుల తల్లిదండ్రులను ప్రశంసించారు. ఇందులో బాగంగా విద్యార్థుల్లో ఏకాగ్రత నింపడానికి స్పెల్ బీ కాంపిటీషన్‌ను నిర్వహించారు. ఈ పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డిలు బహుమతులు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



హుజురాబాద్ రూరల్, జులై 8 (మనం న్యూస్): దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలేటి సుశీల, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, టౌన్ మైనార్టీ అధ్యక్షులు ఎం.డి అఫ్సర్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మూగల రాజి రెడ్డి , అప్పల రఘుపతి, కుర్ర శ్రీనివాస్ గౌడ్, పానుగంటి కిరణ్ రెడ్డి, ఎర్ర శ్రీను ,సునీత, లక్ష్మి, విజేందర్, సుంకరి రాజేందర్,ఐలయ్య, ఎర్ర రమేష్, చాంద్ పాషా, రియాజ్, ఎండి. కరీమా తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని దించేందుకు

# అందరూ ఏకం కావాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



కరీంనగర్, జులై 8 (మనం న్యూస్): భారతదేశంలో అత్యంత ప్రమాదకరంగా మారిన మతోన్మాద, ఫాసిస్ట్ బిజెపి ప్రభుత్వాన్ని కూలకొట్టేందుకు దేశవ్యాప్తంగా వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల ఏకీకరణ అత్యంత అవసరమని, ఆ దిశగా ముందడుగు వేసేందుకు సిద్ధమవుతున్నట్లు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాల ఆఫీస్ బేరర్స్ కు రెండు రోజులపాటు జరగనున్న రాజకీయ శిక్షణ శిబిరాన్ని శనివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఆయన ప్రారంభించారు. మొదటగా సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించిన వెంకట రెడ్డి ప్రతినిధులనుద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్, పెట్టుబడి దారులకు, బడా పారిశ్రామికవేత్తలకు తొత్తులుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు దేశ సంపదను ఆదానీ, అంబానీలకు కట్టబెట్టడంలో ముందుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిదని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను నమ్మబలికి మోసం చేసిందని,విదేశాల్లో దాచుకున్న నల్లధనాన్ని వెనక్కు తీసుకొచ్చి దేశ పౌరులకు పంపిణీ చేస్తామని ప్రగల్బాలు పలికిన ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాలు గడుస్తున్నా దాని ఊసే ఎత్తడం లేదని చాడ విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న హామీలను విస్మరించిందని, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ,ప్రాజెక్టులకు జాతీయ హోదా లాంటి హామీలను ఇప్పటివరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ వస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఏమాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. విభజన హామీలను అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆందోళన నిర్వహిస్తుంటే ఆయనతో పాటు సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడమేంటని బేషరత్ గా వారిని విడుదల చేయాలని చాడ డిమాండ్ చేసారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహించక తప్పదని చాడ వెంకటరెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్, సిద్దిపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల సిపిఐ కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్, తాండ్ర సదానందం, గుంటి వేణు, వెన్న సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, గడిపె మల్లేష్, ఐదు జిల్లాల పార్టీ కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాల ఆఫీస్ బేరర్లు పాల్గొనగా, ఈ శిక్షణ శిబిరానికి ప్రిన్సిపాల్ గా కరీంనగర్ నగర సిపిఐ కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి వ్యవహరించారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



ఇల్లందకుంట, జులై 8 (మనం న్యూస్): దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు, కనుమల్ల సంపత్‌ల ఆధ్వర్యం లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహానేత వైఎస్సార్ అన్నారు. ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజు రియంబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జల యజ్ఞం, పొదుపు సంఘాలకు పావలా వడ్డీ రుణాల లాంటి పథకాలతో పాటు భారీ ప్రాజెక్టులు, రోడ్లు 20 పైగా వర్సిటీలను ప్రారంభించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు శనిగరపు మేరీ రామ్, మేకల సురేష్, క్లెం తిరుపతిరెడ్డి, గుండారపు సాయి, పెద్ది శివ, భోగం సాయి, ధార లక్ష్మణ్, గూడెపు ఓదెలు, మహమ్మద్ అజ్గర్, పైడిపల్లి దేవేందర్, వంశీ గుండ్ల వెంకన్న, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్ల అర్బన్, జులై 8 (మనం న్యూస్): వచ్చే నెల 20వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల సదస్సు పోస్టర్ ను సిరిసిల్ల పట్టణంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉద్యమ నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమ లక్ష్యాలు నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం కోసం కొట్లాడిన ఉద్యమకారుల కోసం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా 1200 మంది వరకు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని, తమ భవిష్యత్తు కుటుంబాల గురించి ఆలోచించకుండా ఉద్యమం చేశారని అన్నారు. కానీ వారికి గుర్తింపు లేకుండా ఆత్మ గౌరవం లేకుండా జీవనోపాధి కరువై జీవిస్తున్నారని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ప్రకటించాలని, ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, రాష్ట్ర సంక్షేమ పథకాలలో 20 శాతం తెలంగాణ ఉద్యమకారులకు కేటాయించాలన్నారు. నామినేటెడ్ పదవులలో ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలని, ఉద్యమకారులకు పెన్షన్, ఉచిత బస్సు, ట్రైన్ పాసులను, ఇంటి స్థలాన్ని కేటాయించాలన్నారు. ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలని, అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, కెకె.మహేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పరీదుల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పి.సురేందర్ రెడ్డి, స్టేట్ కో-కన్వీనర్ నర్రా సంపత్, పెంటాచారీ, కళాకారుల ఫోరం అధ్యక్షులు బత్తుల చంద్రమౌళి, కాదాసు నగేష్, ఆర్ నగేష్, బత్తి చంద్రమౌళి, ఎండీ మోబిన్, తెలంగాణ శ్రీను, ఏర్రోజు ప్రభాకర్, కొనగొని లక్ష్మణ్ పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, ఛేదనలో సిసి కెమెరాల పాత్ర కీలకం: ఎస్పీ భాస్కర్

జగిత్యాల, జులై 8 (మనం న్యూస్): నేరాల నియంత్రణతో పాటు నేరస్థులను గుర్తించడంలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. శనివారం జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రిలో సిసి కెమెరాల పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఎలాంటి నేరాలు జరిగిన నేరస్తులను కనుగొనడంలో సిసి కెమెరాలు పోలీసులకు ఒక అయుధంగా నిలుస్తున్నాయన్నారు. సిసి కెమెరాలు ఉన్న గ్రామాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఇవి మరింత భద్రత కల్పిస్తాయని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. బస్టాండ్ లో నేరాలను నివారించడానికి ప్రతి ప్లాట్‌ఫాంతో పాటు బస్టాండ్ లో దుకాణాలు నిర్వహించేవారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. అనంతరం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వార్డును పరిశీలించారు. ఎమర్జెన్సీ వార్డు కు రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు హాస్పిటలుకు వచ్చే బాధితుల వివరాలు నమోదు చే సి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రకాష్, టౌన్ ఇన్స్‌పెక్టర్ నటేష్ తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ విద్యార్థులకు బ్లాంకెట్‌లు, పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



జగిత్యాల, జులై 8 (మనం న్యూస్): జగిత్యాల జిల్లా కేంద్రంలోని థరూర్ క్యాంప్‌లోని ఎస్టీ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన బ్లాంకెట్ లు, పాఠ్య పుస్తకాలను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి 72 లక్షలతో జిల్లా కేంద్రంలో బాలుర వసతి గృహం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అందరికీ నాణ్యమైన విద్య అందించాలనే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు, క్యాంప్ రామాలయం చైర్మన్ నరేష్, కౌన్సిలర్ చాంద్ పాషా, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, వొంటిపులి రాము, కౌన్సిలర్ లు గుగ్గిల్ల హరీష్, కూతురు రాజేష్, స్టాఫ్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభకు తరలిన బిజెపి శ్రేణులు



కరీంనగర్, జులై 8 (మనం న్యూస్): హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోడీ విజయ సంకల్ప బహిరంగ సభకు బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో 18వ డివిజన్ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, బూత్ అధ్యక్షులు ఎం.లక్ష్మిరాజం, నాంపల్లి శంకర్, దుర్గం ఆంజనేయులు , జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి గోదారి నరేష్, నాయకులు దుర్గం భూమయ్య, దుర్గం రామచందర్ ,జాడి కనకయ్య, మజీద్, నాగుల వెంకటేష్ గౌడ్ ,వినయ్, శ్రీనివాస్, దుర్గం దామోదర్, గోలే రమేష్ ,చంద్రకాంత్ ,దుర్గం లక్ష్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభకు తరలిన బిజెపి శ్రేణులు



శంకరపట్నం, జులై 8 (మనం న్యూస్): వరంగల్ లో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు శనివారం శంకరపట్నం మండలం లోని బిజెపి నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి మండలాధ్యక్షుడు ఏనుగుల అనిల్, మండల ఇన్చార్జ్ గుర్రాల వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, మండల ఉపాధ్యక్షులు జాన పట్ల రాజిరెడ్డి, అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, బిజెపి నాయకులు, ప్రజలు భారీగా తరలి వెళ్లారు.



## నిరుపేదల గుడిసెలు తొలగించడం సరైంది కాదు
## మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

తిమ్మాపూర్, జులై 8 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో గత 30 సంవత్సరాలుగా ఎస్సారెస్పీ స్థలంలో నివాసముంటోన్న పేదల గుడిసెలను తొలగించాలని అధికారులు ఆదేశించడం సరైంది కాదని ఎఐసిసి సభ్యులు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆయన నిరుపేదల పూరి గుడిసెలు, ఇండ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, అధికారులకు నిరుపేదల బాధలు కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోవడమే కాకుండా సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీనిచ్చారు. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిరుపేదలను ఇక్కడ నుండి ఖాళీ చేయాలనీ ఎస్సారెస్పీ అధికారులు ఇబ్బందులు పెట్టడం సరైనది కాదన్నారు. గత పదేళ్ళుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తోందని విమర్శించారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇక్కడ ఉంటున్న నిరుపేద లందరికి ఇండ్లు నిర్మించి ఇస్తామని భరోసా కల్పిం చారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు గూడ కనకయ్యతో పాటు పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతనోత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ ఫూజన్-2023
## ఘనంగా నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు




కరీంనగర్, జులై 8 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా రేకుర్తిలోని ప్రైవేట్ వేడుక మందిరంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అల్ఫోర్స్ ప్యూజన్-2023 కార్యక్రమం నూతనోత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్క ృతిక ప్రదర్శన కార్యక్రమాలకు విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వాలన చేసి చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు. వేడుకల్లో భాగంగా పాఠశాల బృందం నరేరేందర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సిబ్బంది కానుకగా నరేందర్ రెడ్డికి జ్ఞాపికను ప్రదానం చేశారు. అనంతరం ఇటీవల కాలంలో నిర్వహించిన పలు పరీక్షల్లో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన గువ్వాగోరింక, మనసాతెలుసా, బుల్లెట్ బండి, ఐఆమ్ పర్ఫెక్ట్ - మిస్టర్ పర్ఫెక్ట్, సాహో - సాహో నృత్యాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో ఉండేలా గ్రామపంచాయితీ భవనాన్ని నిర్మించాలి

రామడుగు, జులై 8 (మనం న్యూస్): రామడుగు మండలం లోని గోపాల్‌రావపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా నిర్మించాలని స్థానిక వార్డు సభ్యులు కోరారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమకు ఎలాంటి సమాచారం లేకుండానే సర్పంచ్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పాత గ్రామ పంచాయతీ ఆవరణలో నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించడం విడ్డూరంగా ఉందన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని అందరికి అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు జూభేదా బేగం, పురాణం రమేష్, టేకు చందన, శ్రీపెల్లి వెంకటేష్, పి.కవిత, నెరేళ్ల మల్లేశం, చుక్క తిరుపతి, తాళ్లపల్లి కళ్యాణి, అలువాల శంకర్, దాసరి శ్యామల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా బోనాల పండుగ

కోరుట్ల, జులై 8 (మనం న్యూస్)ః పవిత్ర ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని కోరుట్ల పద్మశాలీల ఆరాధ్య దైవమైన శివ మార్కండేయ ఆలయంలోని అమ్మవారికి పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్‌లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పద్మశాలి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని





అమ్మ వారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు జక్కుల ప్రసాద్ మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, వ్యాపారాలు బాగుండాలని, అందరు బాగుండాలని అమ్మవారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, పద్మశాలి సంఘం నాయకులు రుద్ర శ్రీనివాస్, నాగభూషణం, ముల్క ప్రసాద్, అల్లే రాము, పట్టణ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిడి యాక్టు అమలు



రాజన్న సిరిసిల్ల, జులై 8 (మనం న్యూస్): కోనరావుపేట మండలం మర్రిమడ్ల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కోసం పంట పొలాల వద్ద కరెంట్ వైర్లతో షాక్ పెట్టి ఒక వ్యక్తి ప్రాణాలకు కారణం అయిన చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన పల్లపు దేవరాజు అనే వ్యక్తిపై పిడి యాక్ట్ అమలు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి సిఐ కిరణ్ కుమార్, కోనరావుపేట ఎస్ఐ రమాకాంత్ లు పల్లపు దేవరాజును అదుపులోకి తీసుకొని, అతనికి పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులను అందజేసి, శనివారం నిందితుడిని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించినట్లు తెలిపారు. వన్య ప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, అడవుల మనుగడ కొనసాగాలంటే జంతువులు ఉండాలన్నారు. అలాంటి జంతువులు వేటగాళ్లకు బలయితే అడవుల మనగడ ప్రశ్నార్థకమవుతుందని పేర్కొన్నారు. వన్య ప్రాణుల కోసం పంట పొలాల వద్ద రైతులకు, ప్రజలకు ప్రాణహాని కలిగించే విధంగా కరెంట్ వైర్లు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరపమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. పీడి యాక్ట్ అమలయ్యేలా కృషిచేసిన వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి, చందుర్తి సిఐ కిరణ్ కుమార్, కోనరావుపేట ఎస్ఐ రమాకాంత్‌లను అఖిల్ మహాజన్ అభినందించారు.




## మరపురాని మహానేత వైఎస్సార్

### వైఎస్సార్‌టిపి మండల అధ్యక్షులు శ్రీనివాస్

చిగురుమామిడి, జులై 8 (మనం న్యూస్)ః దివంగత మాజీ సిఎం వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా చేసిన సేవలతో మరుపురాని నేతగా ప్రజల్లో నిలిచిపోయారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్ తెలిపారు. శనివారం వైఎస్సార్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం శ్రీనివస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచారని కొనియాడారు. వ్యవసాయం, విద్య, వైద్య రంగాలకు ఆయన పెద్దపీట వేశారని గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించి 13సంవత్సరాలు గడుస్తున్నా ఆయన చేసిన సేవలు ప్రజల్లో ఇప్పటికీ గుర్తుండిపోయాయని, రాజశేఖర్ రెడ్డి లాంటి మహా మనిషి తెలుగు ప్రజలకు దూరం కావడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్ టిపి మండల ఉపాధ్యక్షుడు జేరిపోతుల వెంకటస్వామి, మంద సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## సుందరగిరిలో ఉచిత రక్త పరీక్షల శిబిరం




చిగురుమామిడి, జులై 8 (మనం న్యూస్)ః సుందరగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సిఎస్‌సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత రక్త పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఆస్పత్రికి వెళితే సమస్యను గుర్తించడానికి రక్త పరీక్షలు చేసి దాని ఆధారంగా ఆరోగ్య సమస్యలను గుర్తించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు రక్త పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి అని వీటి ద్వారా శరీరంలో ఏదైనా రుగ్మతలు ఉన్న బయటపడే అవకాశం ఉందన్నారు. సి ఎస్ సి హెల్త్ కేర్ వారు లేబర్ కార్డు ఉన్న ప్రతి కార్మికుడికి దాదాపు 30 వేల రూపాయల విలువచేసే రక్ష పరీక్షలు ఉచితంగా చేయడం అభినందనీయమని, గ్రామంలో లేబర్ కార్డు కలిగిన ప్రతి కార్మికుడు కూడా రక్త పరీక్షలు చేయించుకుని ఆరోగ్య సమస్యలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు కంది శంకర్, వంతాడుపుల దిలీప్ కుమార్, పేసరు శ్రీనివాస్, నునుగొప్పుల ఐలయ్య, డాక్టర్ షాహిద్, సిఎస్‌సి ప్రతి నిధులు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బ్లూ బెల్స్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ సంబురాలు

కరీంనగర్, జులై 8 (మనం న్యూస్)ః స్థానిక హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో శనివారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన 10వ డివిజన్ కార్పొరేటర్ కాసర్ల ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయానికి చిహ్నమైన బోనాల పండుగను ప్రతి ఏటా ఆషాఢ మాసంలో ప్రతి ఒక్క గ్రామంలో ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, మహంకాళమ్మ, పెద్దమ్మలకు పసుపు, కుంకుమలు, చీర సారెలతో బోనాలు వండి అందరు సుఖశాంతులతో ఉండాలని ప్రతి ఒక్కరు పూజిస్తారని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగా సునీత మనోహర్ రెడ్డి పాఠశాల ఆవరణలో బోనాలు వండి, డప్పు చప్పుళ్ల ఊరేగింపుతో అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పోతరాజుల వేషధారణ, అమ్మ వారి శివసత్తుల పూనకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని